ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 06.09.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మాతృ భాషలో విద్యాభ్యాసం ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. భారత సముద్రాయాన భద్రతకు దోహదపడే , యూరప్-ఆసియా మధ్య సత్వరం సరుకు రవాణా చేయడానికై ఉద్దేశించిన భారత్-మధ్యప్రాచ్యం-యూరప్ ఆర్థిక కారిడార్ అతిముఖ్యమైన కార్యక్రమం అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు.
3. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో వరద ముంపు ప్రాంతాల్లో హెలికాప్టర్ నుంచి సర్వే నిర్వహించారు.
4. పారాలింపిక్స్ లో పురుషుల హైజంప్ టీ-64 ఫైనల్ లో భారత అథ్లెట్ ప్రవీణ్ కుమార్ బంగారు పతకం గెలుచుకున్నారు.

**PM TEACHERS:** మాతృ భాషలో విద్యాభ్యాసం ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జాతీయ విద్యా విధానం ప్రభావం గురించి జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులతో ఈ రోజు కొత్తఢిల్లీలో తన నివాసంలో జరిగిన సమావేశంలో ఆయన చర్చించారు . ఉపాధ్యాయులు వివిధ భాషల్లో జానపద స్థానిక కథలను విద్యార్థులకు వినిపించాలని , దీనివల్ల విద్యార్థులు బహుళ భాషలు నేర్చుకొనడంతో పాటు భారత్ లో ఉన్న చైతన్యవంతమైన సంస్కృతి గురించి తెలుసుకుంటారని ప్రధానమంత్రి అన్నారు . మనదేశంలో ని వైవిధ్యం గురించి విద్యార్థులకు పరిచయం చేసేందుకు టీచర్లు వారిని విహారయాత్రలకు , విజ్ఞాన యాత్రలకు తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. దీనివల్ల వారి అభ్యాసం పెరగడమే కాక సంపూర్ణమైన పద్ధతిలో తమ దేశం గురించి తెలుసుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలు విద్యాబోధనలో తమ అనుభవాలను ప్రధాన మం త్రితో పంచుకున్నారు. **NSD**

**EVE GOYAL MEDITERRANEAN :** భారత సముద్రాయాన భద్రతకు దోహదపడే, యూరప్-ఆసియా మధ్య సత్వరం సరుకు రవాణా చేయడానికై ఉద్దేశించిన భారత్-మధ్యప్రాచ్యం-యూరప్ ఆర్థిక కారిడార్

అతిముఖ్యమైన కార్యక్రమం అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు భారత్-మధ్యధర వాణిస్య సదస్సు 2024లో ఆయన మాట్లాడుతూ.. భారత జీ20 అధ్యక్షత సమయంలో ప్రారంభించిన ఈ కారిడార్ ఉద్దేశ్యం భారత్- యూరప్ , UAE, సౌది అరేబియా , జోర్డాన్ , ఇజ్రాయెల్, ద్వారా మధ్య ప్రాచ్యం, యూరోపియన్ యూనియన్లను అనుసంధానించడంగా ఉందని అన్నారు. ఈ దేశాల మధ్య మంచి సహకారం ఉంటే ఆ ప్రాంతంలో సరుకు రవాణా వ్యయం చాలా తక్కువ అవుతుందని, సత్వర అనుసంధానం ఉంటుందని సరుకు సురక్షితంగా గమ్యం చేరుతుందని గోయల్ వివరించారు. మన దేశంలో వ్యవసాయ ఆధారిత విలువ గొలుసులను పెంపొందించేందుకు జరుగుతున్న ప్రభుత్వ కృషి భారత –మధ్యధర దేశాల మధ్య కార్యక్రమాలకు మద్దతు ఇస్తుందని మంత్రి వివరించారు. పర్యాటక రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నందు వల్ల భారత్-మధ్యధర దేశాల మధ్య పర్యాటకం పెంపొందించేందుకు ప్రభుత్వం ఒక వర్కింగ్ గ్రూప్ ను ఏర్పాటు చేసిందని గోయల్ తెలిపారు. **NSD**

**WAQF MEETING:** 2024 వ వక్ఫ్ సవరణ బిల్లుపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో జరిగింది. భారత పురావస్తు శాఖ, జకాత్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా , తెలంగాణ వక్ఫ్ బోర్డు ప్రతినిధులు కమిటీ సమావేశంలో తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తెలిపారు. లోక్ సభ ఎంపీ జగదంబిక పాల్ అధ్యక్షతన ఈ కమిటీ ఏర్పాటు చేశారు. వక్ఫ్ నిర్వహణ విషయంలో సామర్ధ్యత పెంచి ప్రస్తుతం ఉన్న లోపాలను తొలగించే లక్ష్యంతో ఒక సవరణ బిల్లును ప్రవేశపెట్టారు . 1995 వక్ఫ్ చట్టాన్ని సమీకృత నిర్వహణ సాధికారత సమర్ధత అభివృద్ధి చట్టంగా పేరు మార్చనున్నారు. లోక్ సభ బడ్జెట్ సమావేశంలో ప్రవేశపెట్టిన ఈ బిల్లును పార్లమెంట్ సంయుక్త కమిటీ పరిశీలనకు పంపిన సంగతి తెలిసిందే. **NSD**

**ANDHRA-CM :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో వరద ముంపు ప్రాంతాల్లో హెలికాప్టర్ నుంచి సర్వే నిర్వహించారు. తెగిపోయిన బుడమేరు కట్టలను పరిశీలించి ఈ నది నీరు కొల్లేరు సరస్సులో కలుస్తున్న తీరును గమనించారు. నది గట్టలపై ఆక్రమణలను పరిశీలించారు. ప్రస్తుతం గట్టలకు జరుగుతున్న పనులను , కొల్లేరు సరస్సు చుట్టుప్రక్కల గ్రామాల పరిస్థితిని పరిశీలించారు. కృష్ణానది సముద్రంలో కలిసే హంసలదీవి వద్ద పరిస్థితిని కూడా ఆయన పరిశీలించారు. **NSD**

**EVE AP-INDIAN ARMY FLOOD :** ఆంధ్రప్రదేశ్ లో వరద ముంపు ప్రాంతాల్లో తూర్పు నౌకదళ కమాండ్ నాయకత్వంలో సహాయ రక్షణ పనులు కొనసాగుతున్నాయి. నౌకదళ హెలికాప్టర్లు ఆహార పొట్లాలను, ఔషధాలు, త్రాగు నీరు బాటిళ్లను , ముంపు ప్రాంతాల్లో జారవిడుస్తున్నాయి. జలదిగ్బంధనంలో ఉన్న ప్రజలను సహాయ రక్షణ బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలించి ఆహారం , దైనందిన అవసరాలను సరఫరా చేస్తున్నారు. ఇప్పటివరకు 180 మందిని వరద ముప్పు నుంచి కాపాడారు. **NSD**

**TG FLOOD SHIVRAJ:** రాజకీయాలకు అతీతంగా తెలంగాణ వరద ప్రాంతాల్లోని ప్రజలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భరోసా ఇచ్చారు. ఈరోజు ఖమ్మం జిల్లా పాలేరు మండలంలో ముంపు ప్రాంతాలను సందర్శించి , బాధితులతో మాట్లాడారు. పాలేరు నవోదయలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించి , రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ, భవిష్యత్తులో ఇటువంటి విపత్తులు సంభవించినప్పుడు సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవడం కూడా జరుగుతుందని హామీ ఇచ్చారు. ఏరియల్ సర్వే ద్వారా ముంపు ప్రాంతాలను చూడడం జరిగిందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను తెలంగాణను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఆదుకుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి పాల్గొన్నారు.

**CHINA SUPER TYPHOON :** దశాబ్ద కాలంలో చైనాలో ఎన్నడూ సంభవించనంత ఘోరమైన పెను తుఫాన్ ప్రముఖ దక్షిణాది మెయిన్ ల్యాండ్ దీవిలో సంభవించింది. ఈ ఏడాదిలో 11వ సారి వచ్చిన యాగి అనే ఈ భీకర తుఫాన్ వెంచాంగ్ నగరాన్ని అతలాకుతలం చేసిందని స్థానిక అధికార వర్గాలు తెలియజేశాయి. ఈరోజు సాయంత్రం 4 గంటలకు 223 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఈ తుఫాన్ కు ముందే హైనాన్ ప్రావిన్స్ లోని దక్షిణాది ప్రాంతంలో 4 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. హాంకాంగ్ ను మకావు , జుహై తదితర ప్రాంతాలతో అనుసంధానించే ప్రపంచంలో అతి పొడవైన ప్రధాన వంతెనను మూసివేశారు. **NSD**

**NEPAL-TEJ:** నేపాల్ లో హరితాళిక పేరుతో దేశవ్యాప్తంగా హిందూమహిళలు తీజ్ పండగను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా మహిళలు చుక్క నీరు తాగకుండా, ఆహారం తీసుకోకుండా ఉపవాసం ఉండి సంతోషకరమైన కుటుంబ జీవితాన్ని , భర్త దీర్ఘా ఆయుషును కాంక్షిస్తారు. ఈ సందర్భంగా

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. శివాలయాల్లో దీపాలు వెలిగించి పూజలు చేస్తారు. పండగ సందర్భంగా వివాహిత కుమార్తెలు పుట్టింటికి వస్తారు. పశుపతి దేశాలయం, బయ్ స్థార దేవాలయం, మొదలైన ప్రసిద్ధ శివాలాయాల్లో పూజలు నిర్వహిస్తున్నారు. **NSD**

**REV. EVE. PARALYMPICS :** పారాలింపిక్స్ లో పురుషుల హైజంప్ టీ-64 ఫైనల్ లో భారత అథ్లెట్ ప్రవీణ్ కుమార్ బంగారు పతకం గెలుచుకున్నారు. 2.08మీటర్లు దూరం దుమికి ఆయన కొత్త రికార్డ్ స్థాపించారు. పోటాపోటీగా జరిగిన ఈ ఫైనల్ లో అమెరికాకు చెందిన లోక్సిడెంట్ డెరిక్ రజత పతకం , ఉజ్బేకిస్తాన్ క్రీడాకారుడు గియాజౌ తెమురి బెక్ కాంస్య పతకం సాధించారు. మన దేశం ఆరు బంగారు , 9 రజత, 11 కాంస్య పతకాలతో 26 పతకాలు సాధించి పతకాల పట్టికలో 14వ స్థానంలో నిలిచింది. కాగా ఈరోజు జరిగే పవర్ లిఫ్టింగ్, అథ్లెటిక్ ఫైనల్ పోటీలో భారత అథ్లెట్లు పతకాల వేట ప్రారంభిస్తారు. మహిళల 67 కిలోల ఫైనల్ లో కస్తూరి రాజమణి తన సత్తా చాటనుండగా మహిళల జావెలిన్ త్రో F-46 ఫైనల్ లో భావన బెన్ ఆజబజి చౌదరి, పురుషుల షాట్ పుట్ F-57 ఫైనల్ లో సోమన్ రాణా , హోకాటో- హోటోజే- సేమ పోటీ పడనున్నారు. **NSD**

**REV PREZ PM – PRAVEEN :** కాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ , ప్రధానమంత్రినరేంద్ర మోదీ ప్రవీణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు. వరుస పారాలింపిక్స్ లో ప్రవీణ్ అత్యంత ప్రతిభతో కొత్త రికార్డులను నెలకొల్పడం అభినందనీయమని, ప్రవీణ్ ప్రతిభ పట్ల దేశం గర్విస్తోందని రాష్ట్రపతి ఒక సందేశంలో పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఒక సందేశమిస్తూ ప్రవీణ్ కుమార్ అకుంటిత దీక్షతో, అంకిత భావంతో సాధించిన ఈ ఘనత అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. భవిష్యత్ లో కూడా ప్రవీణ్ కుమార్ దేశానికి మరిన్ని పతకాలు సాధించాలని ఆయన ఆకాంక్షిచారు. ప్రధానమంత్రి ఒక సందేశమిస్తూ ప్రవీణ్ కుమార్ ధృఢ సంకల్పం దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టిందని అన్నారు. ఆయన సాధించిన ఘనత పట్ల దేశం గర్విస్తోందని ప్రధానమంత్రి తెలిపారు. **NSD**

**WEATHER:** రానున్న 24 గంటల్లో తెలంగాణలోని ఆదిలాబాద్ జయశంకర్ భూపాలపల్లి ములుగు భద్రాద్రి కొత్తగూడెం వరంగల్ హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయి ఇదే పరిస్థితి రాష్ట్రంలో రేపు ఎల్లుండి కూడా నెలకొంటుందని వాతావరణ శాఖ తన రోజువారి నివేదికలో వెల్లడించింది తెలంగాణలో రానున్న నాలుగు రోజుల్లో అక్కడక్కడ ఉరుములతో కూడిన జల్లులు ఈదురుగాలిలో ఉంటాయని కూడా

వాతావరణ శాఖ తెలియజేస్తుంది గత 24 గంటల్లో నారాయణపేటలో కొన్నిచోట్ల జోగులాంబ గద్వాల్ వనపర్తి జిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసాయి. **DESK**

**EVE. AP-INDIAN ARMY FLOOD :** The Indian Navy, under the leadership of the Eastern Naval Command, is actively carrying out relief and rescue operations in the flood-hit areas of Andhra Pradesh. Naval helicopters have been conducting extensive flying missions, delivering food packets, medical supplies, and water bottles to individuals stranded by the rising floodwaters. Flood Relief Teams (FRTs) are on the ground, evacuating people to safer locations and providing essential food supplies to affected households. So far, more than 180 individuals have been rescued by the FRTs. The Navy's efforts are ongoing as they work to assist the affected communities

**EVE GOYAL MEDITERRANEAN :** Commerce and Industry Minister Piyush Goyal today said India-Middle East-Europe Economic Corridor, IMEC is an important initiative that can add to India's maritime security and faster movement of goods between Europe and Asia. The Minister was speaking at the India-Mediterranean Business Conclave 2024 in New Delhi. He said that IMEC was launched during India’s G20 presidency and aims to integrate India, Europe, and Middle-East through UAE, Saudi Arabia, Jordan, Israel and the European Union. Mr Goyal noted that lower logistics cost, faster connectivity and secure movement of goods are dependent on better cooperation in this area. He noted that initiatives like PLI scheme, Centre’s efforts towards Ease of Doing Business and economic partnerships have boosted India’s manufacturing growth story. He added that nation’s efforts to promote agri-value chains can support the initiatives between India and Mediterranean countries. Mr Goyal also suggested that Government should have a working group on tourism between the Mediterranean nations and India as there is a huge potential in this sector.

**CHINA SUPER TYPHOON :** A popular tourist island south of mainland China has been hit by the most powerful typhoon in a decade, leaving the area facing potentially catastrophic winds and torrential rain. According to state media, the 11th typhoon of the year Yagi slammed into Wenchang city in the north-east of Hainan island with winds of 223 km per hour at 16:00 hrs local time today. Local authorities said the southern Chinese province of Hainan had relocated over 4 lakh residents ahead of Yagi's arrival. Operations at multiple tourist attraction sites have been suspended and traffic control measures have been implemented in the province.The world's longest sea crossing, the main bridge linking Hong Kong with Macau and Zhuhai in Guangdong, was also closed. Meteorologists say Yagi may cause "catastrophic" damage in Hainan and neighbouring Guangdong, which is also China's most populous province. Yagi is not just due to hit China, but is also expected to make landfall in northern Vietnam late on Saturday in a weakened state. A super typhoon is equivalent to a Category 5 hurricane. Yagi which has doubled in strength after wreaking havoc in northern Philippines early this week - is the second strongest typhoon so far this year.

**ANDHRA-CM :** Andhra Pradesh Chief Minister Chandrababu Naidu conducted an aerial survey to assess the flood-affected regions in Andhra Pradesh. He examined the breach in the Budameru embankment and traced the river’s flow into Kolleru Lake. During his visit, he closely inspected areas where the Budameru River has faced encroachments and reviewed the damages and ongoing repair efforts. Naidu also assessed the condition of the villages around Kolleru Lake and observed the flow of the Krishna River downstream of the Prakasam Barrage. Additionally, he reviewed the Hamsala Deevi region, where the Krishna River merges with the sea, and inspected the river island villages along its course.

**NEPAL-TEJ :** The festival of 'Teej', also known as the 'Haritalika', is being observed by Nepali Hindu women across Nepal today. Women observe fast without water and food praying for a happy family life, longevity and a prosperous life of their spouse. The festivities begins with 'Dar' on the second day of the new moon day in the month of Bhadra of the Nepali calendar, and is marked with fasting and cultural programmes on the Teej day. Devotees pay homage to Lord Shiva, light lamps and spend the night awake. In Nepal, this is a unique festival when married daughters return to their natal home on Teej, playing a significant role in keeping family relations cordial. Teej is also a celebration of sisterhood too as sisters gather at their natal home and indulge in jubilant dancing & singing. Shiva temples including the Pashupatinath Temple and Baaistara temple in Balajiu in Kathmandu have an overwhelming number of women devotees performing pooja on the occasion of teej. Today in the UNESCO Heritage site of Pashupatinath temple, only women devotees are allowed to enter to perform pooja. To mark the occasion, the Government of Nepal announced a public holiday for women only

**REV. EVE. PARALYMPICS :** At the Paris Paralympic Games, star athlete Praveen Kumar bagged a gold medal in the Men's High Jump T64 final. Praveen secured the top spot on the podium with a brilliant effort of 2.08m, setting a new Area record. In a tightly contested final, Praveen made seven successful jumps in a row to claim the number one position. Loccident Derek of the USA won the silver medal, while Giyazov Temurbek of Uzbekistan took home the bronze. With this gold, India have climbed to the 14th spot in the medal tally with a total of 26 medals, including 6 gold, 9 silver and 11 bronze. On Day 9, Indian athletes will be eyeing podium finish in Power Lifting and multiple disciplines of Athletics later in the day. In Powerlifting, Kasthuri Rajamani will be in action in women's 67kg final. In the evening session of Athletics, Bhavanaben Ajabaji Chaudhary will be in action in Women's Javelin Throw F46 Final. The event will start at 10:30 PM IST. In the final medal event of the day for India, Soman Rana and Hokato Hotozhe Sema will be eyeing a podium finish in Men's Shot Put F57 Final.

**REV PREZ PM – PRAVEEN:** President Droupadi Murmu, Vice President Jagdeep Dhankhar and Prime Minister Narendra Modi have congratulated Praveen Kumar on winning gold medal in men's high jump event at the Paris Paralympics. In a social media post, President Murmu said, by winning medals at consecutive Paralympics with record-setting performances, Praveen has shown exceptional consistency. She said, India is proud of Praveen. The President also wished that Praveen continues to scale great heights of sporting excellence in the future. Vice President Jagdeep Dhankhar said, the unwavering dedication, sincerity, and discipline of Praveen Kumar serve as a shining example for all. Mr Dhankhar hoped that Praveen will continue to bring honour and glory to the nation. Prime Minister Narendra Modi said the determination and tenacity of Praveen has brought glory to the nation. He said, India is proud of him.

**WAQF MEETING**: A meeting of the Joint Committee on the Waqf (Amendment) Bill, 2024 was held in New Delhi today. Representatives of Archaeological Survey of India, Zakat Foundation of India and Telangana Waqf Board put forth their views and suggestions before Committee. The Committee has been constituted under Chairmanship of Lok Sabha MP Jagdambika Pal. The Waqf (Amendment) Bill, 2024 is intended to overcome the shortcomings and to enhance the efficiency of the administration and management of the Waqf properties. The Bill has provision of renaming of the Waqf Act, 1995 as the Unified Waqf Management, Empowerment, Efficiency and Development Act, 1995. The Bill, which was introduced in Lok Sabha during Budget Session, was referred to Joint Committee of Parliament later.

**TG FLOOD SIVRAJ:** Union Agriculture Minister Shivraj Singh Chouhan and Minister State for Home, Bandi Sanjay Kumar assured flood affected people all possible help in Khammam district. The ministers held an aerial survey of the flood-hit areas in Khammam and then visited the Sagar Left Canal breach at Paleru. They also visited farm fields in which crops were damaged due to floods. State Agriculture Minister T Nageswar Rao and Revenue Minister P. Srinivas Reddy accompanied the central ministers. Shivraj Singh Chouhan called on Chief Minister Revanth Reddy later this afternoon and reviewed with officials over the damages due to heavy rains and floods.

**WEATHER:** Heavy rain is likely to occur at isolated places Adilabad, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Warangal and Hanamkonda districts of Telangana during the next 24 hours. Meteorological Centre said in its daily weather report that same situation is likely to prevail in the State tomorrow and day after. Thunderstorm accompanied by lightning and gusty winds is likely to occur at isolated places in Telangana during the next four days. Heavy rainfall occurred at a few places in Narayanpet and at isolated places in Jogulamba Gadwal and Wanaparthy districts during the last 24 hours.

**PM TEACHERS:** Prime Minister Narendra Modi today stressed upon the significance of attaining education in one’s mother tongue. Modi discussed the impact of the National Education Policy at an interaction with teachers who have been conferred National Teachers Awards at his residence in New Delhi this afternoon. He suggested that teachers can teach local folklore to students in different languages, so that the students can learn multiple languages and also get exposure to the vibrant culture of India. Prime Minister said that teachers can take their students on educational tours to explore India's diversity. This will aid their learning and also help them get to know about their country in a holistic manner. The awardees shared their teaching experience with the Prime Minister.